క్లుప్తంగా

మహాసభను జయప్రదం చేయండి



తెయూ(డిచ్‌పల్లి): సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 11న జరుగనున్న మాదిగ విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ యూనివర్సిటీ ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు దినేష్ మాదిగ పిలుపునిచ్చారు. తెయూ క్యాంపస్ ఓల్డ్ బాయ్స్ హాస్టల్‌లో గురువారం ఆయన మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం దినేష్ మాట్లాడుతూ.. సభకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరవుతారని తెలిపారు. నాయకులు వెంకటరమణ, జయంత్, ఆశిష్‌ప్రభు, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ సభను..



ఖలీల్‌వాడి: కామారెడ్డి జిల్లాకేంద్రంలో నేడు నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ సభను జయప్రదం చేయాలని ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాజనరేంద్రగౌడ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు చేసిందేమి లేదని విస్మరించిందన్నారు. బీసీ డిక్లరేషన్‌కు కర్ణాటక సీఎం సిద్దిరామయ్య వస్తున్నారని, బీసీలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నాయకులు బాసోళ్ల నాగరాజు, బొబ్బిలి రామకృష్ణ, ప్రవీణ్, ధాత్రిక భాస్కర్, శంకర్, రాజు, దిలీప్ పాల్గొన్నారు.

ప్రజాసేవ కోసమే ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నా..




డిచ్‌పల్లి: ప్రజలకు నిస్వార్థమైన సేవ చేయడానికే తాను బీజేపీ నుంచి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్నట్లు కులాచారి దినేష్ కుమార్ తెలిపారు. మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లికి చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు వందమందికి పైగా బీజేపీలో చేరారు. వారికి గురువారం ఆయన కాషాయ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలు మాయమాటలతో మోసం చేస్తున్నాయని విమర్శించారు. పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు. పద్మారెడ్డి, కిషన్‌నాయక్, రాజశేఖర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, వెంకటరమణ, శివారెడ్డి, రవీందర్, చంద్రకాంత్, సురేష్, విఠల్, నగేష్, కొత్తూరు సాయి, సంతోష్ పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం



మోపాల్: మండలంలోని కులాస్‌పూర్‌లో బీజేపీ కార్యాలయాన్ని గురువారం పార్టీ రూరల్ అభ్యర్థి దినేష్ కులాచారి ప్రారంభించారు. అంతకుముందు పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బైక్ ర్యాలీ నిర్వహించి, శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. దినేష్ కులాచారి మాట్లాడుతూ.. నిజామాబాద్ రూరల్‌తోపాటు రాష్ట్రంలో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. నాయకులు గద్దె భూమన్న, పద్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అరవింద్, పృథ్వీరాజ్, మహిపాల్, గంగారాం, లక్ష్మణ్, జనార్ధన్ కార్యకర్తలు పాల్గొన్నారు.


విద్యార్థుల్లో పఠన సామర్థ్యం పెంపొందించాలి



ఖలీల్‌వాడి: విద్యార్థులకు పఠన సామర్థ్యం పెంపొందించాలని డీఈవో దుర్గాప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు. నగరంలోని దుబ్బ ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అండగా ఉంటా.. ఆదరించండి..

- అర్బన్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా



నామినేషన్ వేయడానికి అంబాసిడర్ కారులో వస్తున్న ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా, మేయర్ నీతూకిరణ్



విజయసంకేతం చూపుతున్న అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం: ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని, మరోసారి ఎన్నికల్లో ఆదరించి, గెలిపించాలని అర్బన్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆయన బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే నామినేషన్ వేస్తున్న సందర్భంగా తల్లి సువర్ణమాల, అమ్మమ్మ దీవెనలు తీసుకున్నారు. అయ్యప్పస్వామి ఆలయం, నాందేవ్‌వాడ విఠలేశ్వర ఆలయం, మాక్లూర్ గ్రామంలోని పాండురంగ విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తనకు నచ్చిన, ఇష్టమైన అంబాసిడర్ కారులో ర్యాలీగా మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసి, నామినేషన్ పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సహకారంతో నగరంలో మరింత అభివృద్ధి చేయడానికి మరో అవకాశం ఇవ్వాలన్నారు. మేయర్ నీతూకిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు మహేష్ బిగాల, సుజిత్‌సింగ్ ఠాకూర్, రవిచందర్, సత్యప్రకాష్, రాజు, మురళి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అంటే పుష్పక విమానం

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

నిజామాబాద్‌నాగారం: బీఆర్ఎస్ అంటే పుష్పక విమానమని, ఎంత మంది వచ్చినా స్వాగతించామని, ఇంకా రావాలన్న కూడా స్థలముందని, అంత పెద్ద పార్టీ తమదని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. నగరంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం ఆమె పార్టీ కార్యకర్తలకు ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన తీరు గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈసందర్భంగా కవిత మాట్లాడుతూ.. బీ ఆర్ఎస్ పార్టీ డీఎన్ఏలోనే గుణముందని, అర్బన్‌లో పార్టీ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా గెలుపు తథ్యమన్నారు. అర్బన్‌లో గుణమున్న గణేష్ కావాలా లేదా ధనమున్న ధన్‌పాల్ కావాలా అన్నది ప్రజలు తేల్చుకోవాలన్నారు. కనీసం 55 వేల మెజారిటీతో గణేశ్‌గుప్తాను గెలిపించడానికి కృషి చేయాలని కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు.

మరోసారి అవకాశం ఇవ్వండి: బిగాల

అర్బన్ ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం ఇవ్వండని, మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. అలాగే నేను, మా పార్టీ చేసినా అభివృద్ధిపై ఎప్పుడైనా చర్చకు సిద్ధమా అని ధన్‌పాల్ సూర్యనారాయణను ఉద్దేశించి చాలెంజ్ విసిరారు. మీలాగా వ్యాపారాలు చేసుకుంటూ బ్రాంచ్‌లు తెరవడం లేదని, నగరంలో అభివృద్ధిపై అబద్ధాలు మాట్లాడం సరికాదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ మనకు అతిథి మాత్రమేనని, సత్కరించి పంపిస్తామన్నారు. మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. మేయర్ నీతూకిరణ్, నాయకులు అలీం, ప్రభాకర్‌రెడ్డి, సుజీత్‌సింగ్‌ఠాకూర్, సూదం రవిచందర్, సత్యప్రకాష్, మురళి, నవీద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా..

- నిజామాబాద్ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా
- నగరంలో కొనసాగిన ప్రచారం

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఒక్కసారి బీజేపీకి అవకాశమివ్వాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని పార్టీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. నగరంలోని 10వ డివిజన్ నాగారంలోని గురువారం ఆయన ఇంటింటికీ బీజేపీ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. పేదల భూములకు రక్షణ లేకుండా పోయిందని, కాపాడే వారే కబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నగరంలో అనేక కబ్జాలు బీఆర్ఎస్ అభ్యర్థి కనుసన్నల్లోనే జరిగాయన్నారు. కమీషన్లకు ఆశపడి అభివృద్ధిని మరిచారన్నారు. అర్బన్‌లో కాంగ్రెస్‌కు ఉనికి లేదని, బీఆర్ఎస్, కాంగ్రెస్ తోడు దొంగలని విమర్శించారు. ఎన్నికల సమయంలో హడావుడి చేసి మాయమాటలు చెప్పి ఓట్లను కొల్లగొట్టేందుకు వచ్చే నాయకులను నమ్మొద్దని హితవుపలికారు. అంతకుముందు మహిళలు ఆయనకు మంగళహారతులతో స్వాగతం పలికారు. నాయకులు పుట్ట వీరేందర్, గంగాధర్, కార్పొరేటర్లు, నాయకులు స్రవంతిరెడ్డి, నాగోళ్ల లక్ష్మీనారాయణ, కిషోర్, కిరణ్, శివాజీ, పాల్గొన్నారు.



నగరంలో బీజేపీ కరపత్రాలు పంచుతూ, ప్రచారం నిర్వహిస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

ఘనంగా కోటి హనుమాన్ చాలీసా పారాయణం





పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే గణేష్ గుప్తా.. పాల్గొన్న ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ హనుమాన్ జంక్షన్‌లో గురువారం రాత్రి కోటి హనుమాన్ చాలీసా ప్రచార రథయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హనుమాన్ జంక్షన్‌లో హనుమాన్ దీక్ష పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ కవిత, అర్బన్ బీఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా, బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనవరి 21న తిరుపతిలో కోటి హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా రెండు రోజులు పాటు జిల్లాలో మహా యజ్ఞం రథయాత్ర నిర్వహించారు. ఆర్గనైజర్ మురళి, గురుస్వామి నాగభూషణం, గంగాధర్, కులచారి సంతోష్, సోమ శ్రీశైలం, మల్లేష్ స్వామి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి



నిజామాబాద్ ఆర్డీవో కార్యాలయం వద్ద కుటుంబ సభ్యులు, నాయకులతో బాజిరెడ్డి గోవర్ధన్



ర్యాలీలో విజయసంకేతం చూపుతున్న ఎమ్మెల్యే

- బీఆర్ఎస్ రూరల్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- మూడు సెట్ల నామినేషన్ దాఖలు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): రూరల్ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రజలను కోరారు. నగరంలోని నిజామాబాద్ రూరల్ ఆర్డీవో కార్యాలయంలో గురువారం బాజిరెడ్డి గోవర్ధన్, కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీగా తరలివచ్చి మూడు సెట్ల నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పదవి పవిత్రమైనదని, పదవిలో ఉన్నవారు హుందాగా ఉండాలన్నారు. ప్రజల సహకారంతో ఈసారి కూడా ఎన్నికల్లో ఘన విజయం సాధించి ప్రజా సేవకు పునరంకితం అవుతానని ధీమా వ్యక్తం చేశారు.

కుటుంబసభ్యులతో కలిసి యజ్ఞం..

నామినేషన్ వేయడానికి ముందుగా సారంగాపూర్ ఆంజనేయ ఆలయంలో స్వామివారిని బాజిరెడ్డి దర్శించుకున్నారు. నామినేషన్ పత్రాలను స్వామి వారి పాదాల వద్ద ఉంచి పూజలు చేశారు. తన నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి యజ్ఞం నిర్వహించారు. బాజిరెడ్డి గోవర్ధన్ సతీమణి వినోద, జెడ్పీటీసీ జగన్, మాజీ ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్, నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి, న్యాయవాది ఈగ గంగారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ మోహన్ ఉన్నారు.

అలరించిన టాలెంట్ షో



సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: నగరంలోని అపూర్వ ఆలయంలో గురువారం విజయ్ హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ షో ఎంతో అలరించింది. పాఠశాల విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ అధికార భాష సంఘం చైర్‌పర్సన్ మంత్రి శ్రీదేవి, విశిష్ట అతిథులుగా అలనాటి నటి రాజశ్రీ,, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ హాజరయ్యారు. మంత్రి శ్రీదేవి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటి నుంచే తమ ప్రతిభపై దృష్టిసారించాలన్నారు. పాఠశాల డైరెక్టర్ అమృతలతరెడ్డి, ప్రభదేవి పాల్గొన్నారు.



కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి



ఖలీల్‌వాడి: జిల్లాలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి తప్ప, అధికార బీఆర్ఎస్ పార్టీ చేసిందేమి లేదని అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులలాగ తనకు ఎలాంటి వ్యాపారాలు లేవని, నా జీవితం కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు అంకితమని అన్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆయన నామినేషన్ వేసిన తర్వాత మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు ప్రజాధనాన్ని అందినకాడికి దోచుకుంటున్నారని విమర్శించారు. డీసీసీ అధ్యక్షుడిగా, మంత్రిగా ఉన్నప్పుడే ఉమ్మడి జిల్లాలో అనుబంధం ఉందన్నారు. ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. నాయకులు ధర్మపురి సంజయ్, ఆకుల లలిత, కేశవేణు, తాహెర్ బిన్‌హందాన్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నగరంలో పంచరెడ్డి చరణ్, నగర సర్వసమాజ్ కోకన్వీనర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదే ప్రవీణ్, ఈర్ల శేఖర్ కాంగ్రెస్‌లో చేరారు. వారికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్, అర్బన్ పార్టీ అభ్యర్థి షబ్బీర్‌అలీ పార్టీ కండువాలు వేసి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. మానాల మోహన్‌రెడ్డి, కేశవేణు, తాహెర్‌బిన్‌హందాన్, నగేష్‌రెడ్డి, భక్తవత్సలం, దయాకర్‌గౌడ్, సుధాకర్‌రావు ఉన్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు



నాయకులను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న భూపతిరెడ్డి..



డిపాజిట్ సొమ్మును చూపుతున్న కాంగ్రెస్ అభ్యర్థి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, నిజామాబాద్ రూరల్‌లో కాంగ్రెస్ విజయం తథ్యమని పార్టీ రూరల్ అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నగరంలోని నిజామాబాద్ ఆర్డీవో కార్యాలయంలో గురువారం భూపతిరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీగా నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి, పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్, కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి, డిచ్‌పల్లి అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్‌తో కలిసి నామినేషన్ వేశారు. అనంతరం భూపతిరెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కాంగ్రెస్‌కు అధికారమిచ్చి బహుమతి ఇవ్వాలని కోరారు. నాయకులు ఎల్లోల సాయిరెడ్డి, ఎల్లయ్య, బాల్‌రాజ్, నవీన్‌గౌడ్, శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, నరేష్, కెతావత్ యాదగిరి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీ నినాదాలు.. ఉద్రిక్తత..

నగరంలోని నిజామాబాద్ రూరల్ రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ భారీ ర్యాలీతో నాయకులు, కార్యకర్తలతో మొదట చేరుకున్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి, పార్టీ శ్రేణులతో అక్కడికి రావడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఎవరికి వారు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఈక్రమంలో పోలీసులు, కాంగ్రెస్ నాయకులకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. చివరకు పోలీస్ ఉన్నతాధికారులు నచ్చజెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

కాంగ్రెస్‌లో చేరిక..

మోపాల్/నిజామాబాద్ రూరల్: మోపాల్ మండలంలోని సిర్‌పూర్ ఉప సర్పంచ్ వెల్మ శ్రీనివాస్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. రూరల్ మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన నల్లకొప్పుల మంజుల, సాయిగౌడ్ భూపతిరెడ్డి నామినేషన్ దాఖలు చేయడానికి దరావత్తు సొమ్ముగా రూ. 11వేలు అందజేశారు.

ఆకట్టుకున్న ఫ్రెషర్స్ పార్టీ



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) శివారులోని శ్రీలత గార్డెన్స్‌లో గురువారంనిశిత డిగ్రీ కాలేజ్ డాటాసైన్స్ విభాగం విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ర్యాంప్ వ్యాక్ అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ స్వప్న, సాక్షి యూనిట్ మేనేజర్ మహేష్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

కేజీబీవీ తనిఖీ

బాల్కొండ: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ప్యానల్ టీం సభ్యులు గురువారం తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను, తరగతి, వసతి గదులు, నిత్యావసర సరుకులను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ రాజేశ్వర్, కేజీబీవీ ప్రత్యేకాధికారిణి గంగమ్మ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,500	వెండి (కిలో)	75,000
22 క్యారెట్స్	56,700	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	15	30
దొండకాయ	15	30	ఆలుగడ్డ	18	30
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	15	30	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 జిగర్ తండ డబుల్‌ఎక్స్-10.0, 1.10 7.20.10.30
జపాన్(తెలుగు)- 4.20
స్క్రీన్-2 ద మార్వెల్స్(ఇంగ్లీష్)-10.50
మా ఊరి పొలిమేర-2= 1.40,7.20, 10.20
స్క్రీన్-3 జపాన్(తెలుగు)- 10.30,1.30,7.30
ద మార్వెల్స్(ఇంగ్లీష్)- 4.45,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 ద మార్వెల్స్(తెలుగు)-11.10,4.20
ద మార్వెల్స్(ఇంగ్లీష్)- 1.45,6.55,9.30
స్క్రీన్-2 జపాన్(తెలుగు)-12.05,7.00
జిగర్ తండ(తెలుగు)-3.25,10.20
స్క్రీన్-3 మా ఊరి పొలిమేర-2(తెలుగు)-1.40 4.30,7.20,10.10
స్క్రీన్-4 కోడా కోలా(తెలుగు)-7.10 9.50
దేవి జపాన్(తెలుగు)
నటరాజ్ టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)
లలితామహల్ భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్ కీడా కోలా(తెలుగు)

సంక్షిప్తం

బ్యాంక్ సేవలపై అవగాహన

నిజామాబాద్ సిటీ: తెలంగాణ గ్రామీణ బ్యాంక్ పాంగ్రా శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై బ్యాంక్ రీజినల్ మేనేజర్ పురం నవీన్‌కుమార్, బ్యాంక్ మేనేజర్ ఉమారాణిలు, ఉద్యోగులు గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. వినాయక్‌నగర్ తెలంగాణ అమరవీరుల పార్కులో వాకర్స్‌కు డిపాజిట్లపై చెల్లించే వడ్డీరేట్లు, రుణాలపై అవగాహన కల్పించారు.

'కాంగ్రెస్ మైనారిటీ డిక్లరేషన్' హర్షణీయం

ఖలీల్‌వాడి: కాంగ్రెస్ మైనారిటీ డిక్లరేషన్‌లో ముల్లాలతోపాటు పాస్టర్లు, సిక్కు గ్రంథికులకు జీతాల అంశాన్ని చేర్చడం హర్షణీయమని మైనార్టీ నేత సయ్యద్ ఖైసర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రానికి మేనిఫెస్టో కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వచ్చిన సమయంలో వినతిపత్రం అందించామన్నారు. దీంతో పాస్టర్లు, సిక్కు గ్రంథికులకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

విద్యార్థి అమరవీరుల వర్ధంతి సభ



ధర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థి అమరవీరుల వర్ధంతి సభ నిర్వహించారు. విద్యార్థుల సమస్యలపై పోరాడి అసువులు బాసిన విద్యార్థి అమరవీరులకు నివాళులు అర్పించారు. సీపీఐఎంఎల్ డివిజన్ కార్యదర్శి రమేష్, వెంకట కిషన్, నరేందర్, రాజేశ్వర్, సాయి రెడ్డి పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

మోపాల్: మండలంలోని బాడ్సి గ్రామంలో గురువారం సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు క్యాన్సర్ నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముదక్‌పల్లి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఆశిష్ సదస్సులో పాల్గొని, మాట్లాడారు. క్యాన్సర్ వ్యాధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లక్షణాలు, తదితర విషయాలను వివరించారు. సంస్థ ప్రతినిధులు రాజేంద్ర కుమార్, విక్రమ్, వినోద్, పాల్గొన్నారు.

పోరాట ఫలితమే ఫీజుల తగ్గింపు

ఖలీల్‌వాడి: విద్యార్థుల ఉద్యమం ఫలితంగానే గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి పరీక్ష ఫీజులు తగ్గించారని పీడీఎస్‌యు నగర అధ్యక్షుడు ఎస్కే అషూర్ తెలిపారు. నగరంలోని గిరిరాజ్ కళాశాల ఎదుట గురువారం ఆయన మాట్లాడారు. నాయకులు సలీం, మంగ, నాగేష్, నజీర్, నయుం, సందీప్, వినోద్, ప్రదీప్ పాల్గొన్నారు.

నామినేషన్ కార్యక్రమానికి తరలిరండి

సిరికొండ: నిజామాబాద్ రూరల్ బీజేపీ అభ్యర్థి కులాచారి దినేష్ కుమార్ శుక్రవారం జిల్లాకేంద్రంలో నామినేషన్ వేయనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా నేడు జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న నామినేషన్ ర్యాలీకి పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.